రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

రోడ్డు స్థల కబ్జాదారులకు గతంలోనే నోటీసులు జారీ

-డబిల్‌పూర్ గ్రామ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి

మేడ్చల్, అక్టోబర్ 1. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని డబిల్‌పూర్ గ్రామ పరిధిలో రోడ్డు స్థలాన్ని కబ్జా చేసి ప్రహరిగోడను నిర్మిస్తున్న ఏజీఎస్, జేబీ డెవలపర్స్ లేఅవుట్‌నిర్వహకులకు గతంలోనే నోటీసులు జారి చేశామని ఆ గ్రామ సర్పంచ్ గీత భాగ్యరెడ్డి తెలిపారు. గ్రామ పరి ధిలోని సర్వే నెంబర్ 127, 128, 129, 130లల్లో ఏజీఎస్, జేబీ డెవలపర్స్ చేపట్టినలేఅవుట్లలో 44వ జాయతీ రహదారి నుండి గ్రామానికి వెళ్లే 30 రోడ్డును ఆ లేఅవుట్ల నిర్వహకులు కబ్జా చేసి అనుమతి లేకుండా ఆ స్థలంలో ప్రహరిగోడను నిర్మిస్తున్నట్లు గుర్తించామనితెలిపారు. వెంటనే ప్రహరిగోడను తొలగించాలని గ్రామ పంచాయతీ నుండి గతంలోనే నోటీసులుజారి చేశామని, లేని ఎడల లేఅవుట్లపై చట్టరీత్యా చర్యలకు హెచ్ఎండీఏ, జిల్లా కలెక్టర్,ఔడీపీవోలకు నివేదిస్తామని హెచ్చరించినుట్లు తెలిపారు. తాము సెప్టెంబర్ 24న నోటీసులుజారీ చేయగా గ్రామానికి చెందిన కొంతమంది గ్రామ పంచాయతీ వారు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ ఫిర్యాదు చేయడం సబబు కాదని ఆమె అన్నారు. గ్రామంలో ఎలాంటి అక్రమాలను సహించబోమని అన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోండి

కొడంగల్,అక్టోబర్1, ప్రభాతవార్త ః పాలమూర్, రంగారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన పట్టభద్రులు అందరు ఓటరుగా నమోదు చేసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బుచ్చయ్య తెలిపారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని శనివారం నాడు నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని అయన సూచించారు.



నోటీస్‌బోర్డు అంటిస్తున్న అధికారులు.

అంగన్వాడీ టీచర్లు అమ్మలాగా పిల్లలకు సేవలందించాలి

-జిల్లా కలెక్టర్ నిఖిల

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

హాజరైన ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది

వికారాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: అంగన్వాడీ టీచర్లు అమ్మలాగా పిల్లలకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ నిఖిల సూచించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఐసీడీఎస్ సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లతో అంగన్వాడీల పని తీరుపైన కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలకు ఎప్పటికప్పుడు ఆకలి పరీక్షలు నిర్వహిస్తూ వారి యొక్క పెరుగుదలు పర్యవేక్షించాలని అన్నారు. పిల్లల పట్ల నామమాత్రంగా కాకుండా వ్యక్తిగత భాధ్యత తీసుకొని వారి బాగోగులు చూసుకోవాలని తెలిపారు. అంగన్వాడి టీచర్లు ప్రతిరోజు గ్రామంలో తిరిగి ఆరు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరినీ అంగన్వాడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకునేలా వారికి అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లల్లో రక్తహీనత లోపం వల్ల ఎదుగుదలతో పాటు బరువు తగ్గే అవకాశం ఉంటుందని ఆమె అన్నారు. అంగన్వాడీ టీచర్లు సకాలంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే బాధ్యత తీసుకొని డాక్టర్ల సూచన మేరకు మందులు అందించాలని పేర్కొన్నారు. తల్లిపాలు తక్కువగా అందిన పిల్లలకు, అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లలకు బాలామృతం నెలకు రెండుసార్లు అందించి తక్కువ తీవ్ర లోప పోషణకు కావలసిన పోషకాహారాన్ని అందిస్తూ సాధారణ బరువు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల విషయంలో గ్రామస్థాయిలో అంగన్వాడి కమిటీలు తల్లిదండ్రులు, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు సమావేశపరిచి పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించాలని సూచించారు. గర్భం దాల్చిన నాటి నుండి అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీలు తీసుకుంటున్నారా లేదా అనేది తెలుసుకోవా లని కలెక్టర్ తెలిపారు. పెరుగుదల సరిగా లేని పిల్లలు 16 వారాల్లోపు పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండేలా దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహ విషయంలో ఎంత పకడ్బందీ చర్యలు చేపట్టినప్పటికీ 176 వివాహాలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు సా మాజిక బాధ్యతగా గుర్తించి వృత్తిపరంగా బాల్య వివాహాలు నివారించేం దుకు తమ వంతు బాధ్యత ఉండాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పల్వాన్‌కుమార్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వెంకటేశం, జిల్లా సర్వేలెన్స్ అధికారి డాక్టర్ అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మున్సిపల్‌కు రెండోసారి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు

-దిల్లీలో అవార్డు ప్రధానం..క్లీన్‌సిటిగా గుర్తింపు

కేంద్ర మంత్రి నుంచి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు అందుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమీషనర్ వసంత (మంత్రి కేటీఆర్‌తో)

ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు రెండోసారి లభించింది. పారిశుద్య నిర్మూలన, చెత్త సేకరణపై పట్టణంలో చేపడుతున్న కార్యక్రమాలపై కేంద్ర బృందం 90 అంశాలపై సర్వే నిర్వహించి చెత్తరహిత మున్సిపాలిటీగా ఎంపిక చేశారు. ఈమేరకు శనివారం దిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగిన స్వచ్ఛ అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో కేంద్రమంత్రి, అధికారుల చేతుల మీదుగా ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనియాదవ్, కమీషనర్ ఎన్.వసంతలు అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ, ఐటీశాఖ మంత్రి కెటి.రామారావు, కమీషనర్ సత్య నారాయణ ఇతర అధికారులతో పాటు చైర్‌పర్సన్, కమీషనర్‌లు దిల్లీకి వెళ్లి స్వచ్ఛ అమృత్ మహోత్సవ్‌లో పాల్గొన్నారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహరాల మంత్రిత్వశాఖ (ఎంఓహెచ్‌యుఏ) ఎంపిక చేసిన పట్టణాలకు ఈసందర్భంగా పురస్కారాలు అందజేశారు. స్వచ్ఛసర్వేక్షన్-2022 సఫాయిమిత్ర సురక్ష చాలెంజ్‌లో భాగంగా నగర, పట్టణాలకు పురస్కారాలు దక్కాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పట్టణాలలో పోటీలు నిర్వహించగా 90 అంశాలపై జరిగిన సర్వేలో 25 వేల జనాభా విభాగంలో ఘట్‌కేసర్ మున్సిపాలిటీ క్లీన్ సిటి అవార్డుల దక్కించుకుంది. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహరాల మంత్రిత్వశాఖ సహాయమంత్రి కౌశిల్‌కిషోర్ చేతుల మీదుగా ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, కమీషనర్‌లకు అవార్డు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ పాలకవర్గం సమిష్టి కృషి, అధికారుల సహకారం, సిబ్బంది శ్రద్ధతో పనిచేయడంతోనే వరుసగా రెండోసారి స్వచ్ఛసర్వేక్షన్ అవార్డు వచ్చిందని చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. చెత్తరహిత పట్టణంగా ఎంపిక చేసిన కేంద్ర, రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖల అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర ఐటి, పురపాలకశాఖ మంత్రి కెటిఆర్ చైర్‌పర్సన్, కమీషనర్‌లను అభినందించారు. మున్సిపల్ ప్రజలు ప్లాస్టిక్ వాడకుండా సంపూర్ణ పారిశుద్యం, చెత్త నివారణకు తమ వంతు సహకారం అందిస్తారన్న ఆశాభావం ఆమె వ్యక్తం చేశారు.

టిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం



లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

కొత్తూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ పురపాలక పరిధిలోని రాధా గార్డెన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, ఆసరా పించన్ కార్డులు, చిరువ్యాపారులకు గుర్తింపు కార్డులు, బతుకమ్మ చీరలు లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో ఎంతోమంది లబ్దిపొందుతున్నారన్నారు. ఈ పథకాలతో సామాన్యుల ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలలో భారతదేశంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఏ రాష్ట్రంలో కూడా లేనటువంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ వైపు ప్రయాణిస్తుందన్నారు. అందులో భాగంగా కళ్యాణ లక్ష్మి 27మంది, షాదీముబారక్ 5మంది అర్హులకు చెక్కులు అందజేశారు. ఆసరా పింఛన్‌కార్డు 240మంది అర్హులకు, 80మంది చిరువ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మెన్ గణే ష్, కొత్తూర్ మండలం ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ డోలి రవి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ, కొత్తూర్ మండలం వైస్ ఎంపీపీ శోభలింగంనాయక్, కౌన్సిలర్లు మాధవిగోపా ల్‌గౌడ్, చంద్రకళరాజేందర్‌గౌడ్, కోస్గి శ్రీనివాస్, సోమ్లానాయక్, బ్యాగరి ప్రసన్నలతయాదయ్య, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, అంజమ్మ, సర్పంచులు మామిడి వసుందరమ్మ, బ్యాగరి సత్తయ్య, చిర్ర సాయిలు, అధికారులు మున్సిపల్ కమిషనర్ వీరేందర్, మేనేజర్ కుమార్, తహసీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, ఇన్స్పెక్టర్ బాలరాజు, అధికారులు, నాయకులు తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-బతుకమ్మ ఆడి సంబరాలు చేసుకున్న మహిళా అధికారులు, సిబ్బంది

మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 1, ప్రభాతవార్త మేడ్చల్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాను ఘనంగ జరుపుకున్నారు. శనివారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వ సూచల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీశాఖ, జిల్లా కోఆపరేటీవ్‌శాఖ, యువజన,క్రీడలశాఖ, గ్రౌండ్ వాటర్, ఐఅండ్‌పిఆర్ శాఖల మహిళా అధికారులు,సిబ్బంది పాల్గొని బతుకమ్మలు చేసి బతుకమ్మ సంబరాలు ఆటపాటలో ఆనందోత్సహాల మధ్య ఘనంగ జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ ఏడవ రోజున ఆయా శాఖల మహిళా అధికారులు, సిబ్బంది రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆటను ఆడారు. బతుకమ్మల ప్రారంభం నుంచి సద్దుల బతుకమ్మ పండుగ వరకు విజయవంతంగ నిర్వహించటానికి ప్రతి రోజు కలెక్టరేట్ వద్ద బతుకమ్మ సంబరాలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమణమూర్తి, కలెక్టరేట్ ఎఒ వెంకటేశ్వర్లు, ఆయాశాఖల మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న జిల్లా మహిళా అధికారిణిలు,మహిళా ఉద్యోగులు,సిబ్బంది తదితరులు

తొండుపల్లిలో భూవివాదంతో ఉద్రిక్తత

-సర్వేకు వచ్చిన అధికారులు -నోటిసులు ఇవ్వకుండా ఎలా సర్వే చేస్తారని అడ్డుకున్న ప్లాట్ల యాజమానులు

శంషాబాద్ అక్టోబర్1,ప్రభాతవార్త : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి సర్వేనంబర్ 108లో ఉన్న వివాదాస్పద భూమిలో కొలతలు నిర్వహించడానికి శంషాబాద్ సర్వేయర్ రమాకాంత్ వెళ్లగా గతంలో అక్కడ ప్లాట్లు ఖరీదు చేసిన వారు అడ్డుకున్నారు.దీనితో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.సర్వే నంబర్ 108లో దాదాపు 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది,దీనిలో 30ఎకరాల భూమిని గతంలో ప్రభుత్వం స్వాతంత్ర సమర యోధులకు కేటాయించింది.స్వాతంత్ర సమరయోధులు తమ భూములను ఇతర వ్యక్తులకు విక్రయించగా వారు ఎస్ఆర్‌బి డాలర్ కౌంటింగ్ అనే రియల్ ఎస్టేట్ సంస్థకు విక్రయించగా అందులో వారు లేఅవుట్ ఏర్పాటు చేసి ప్లాట్లను విక్రయించారు.ఇదంతా దాదాపు 15సంవత్సరాల క్రితం జరుగగా జరుగగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ భూమి విక్రయించిన వ్యక్తులు అసలైన ఫ్రీడమ్ ఫైటర్స్ కాదని తాము అసలైన ఫీడర్ ఫైటర్లమని పేర్కొంటూ మరి కొందరు వివాదం సృష్టంచారు.దీనితో ఈ వివాదం గత కొన్ని సంవత్సరాలుగా కోర్టుల్లో మగ్గుతున్నది.ఒకరిపై ఒకరు కోర్టు ఆర్డర్లు తెచ్చుకుంటూ ఉండటంతో పాటు తరచుగా ఇక్కడ పొజిషన్ తీసుకోవడానికి వస్తుండడంతో వివాదాలు జరుగతున్నాయి.శనివారం ఉదయం వివాదాస్పద భూమి వద్ద సర్వే నిర్వహించడానికి శంషాబాద్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ బాబా ,మండల సర్వేయర్ రామాకాంత్ చేరుకున్నారు.కాగా గతంలో అక్కడ ప్లాట్లు ఖరీదు చేసిన వారు తమకు నోటిసులు ఇవ్వకుండా ఇలా సర్వే నిర్వహిస్తారని అడ్డుకున్నారు.రెవిన్యూ రికార్డులలో చుట్టుపక్కల రైతులు ఎవరు ఉంటే వారికి నోటిసులు జారీ చేస్తామని ఐశ్వర్య డెవలపర్స్ వారికి నోటిసులు ఇచ్చామని వారు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని రమాకాంత్ తెలిపారు. ఏదిఏమైనా ప్పటికి ఇది వ్యవసాయ భూమి కాదని గతంలో ప్లాట్లుగా మార్చి రోడ్లు సైతం నిర్మించాలని ఈ భూమిలో సర్వే చేయడానికి తాము ఒప్పకోమని వారు భీష్పించు కూర్చుకున్నారు.సర్వే చేయడానికి వచ్చిన వారికి డిస్టర్స్ చేయొద్దని శ్రీధర్ బాబు సూచించారు.భూవివాదంలో పోలీసులు జోక్యం చేసుకొని తమకు అన్యాయం చేస్తున్నారని పలువురు బాధితులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.తమ ప్రాణాలు పోయినా సరే సర్వే జరగకుండా అడ్డుకుంటామని వారు స్పష్టం చేశారు.అసలు సర్వే కోసం దరఖాస్తు చేసిన వారు లేకుండా పోలీసులు ఎలా సర్వే చేయిస్తారని ప్రశ్నించడంతో వారి మధ్య మరింత వివాదం పెరిగింది.దీంతో పోలీసులు ఐదుగురురిని అదుపులోకి తీసుకొని అనంతరం వ్యక్తిగత పూచికతపై విడుదల చేశారు.

పేదలు సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

కీసర,అక్టోబర్1,ప్రభాతవార్తః నిరుపేదలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.దమ్మాయిగూడ మున్సిపల్ పరిదిలోని 2వ వార్డులోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో నివాసన ఉండే అబ్దుల్ బేగంకి సీఎం రిలీఫ్ ఫండ్ కింద 19,500 మంజూరు అయింది.శనివారం మంత్రి మల్లారెడ్డి తన నివాసంలో చెక్కును ఆమేకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు కొండంత అండగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు.సీఎం సహాయనిధి ద్వారా ఎంతో మంది పేద ప్రజలు లబ్ది పొందుతున్నారన్నారు.అనారోగ్యం కారణంగా బాధపడుతూ మెరుగైన వైద్య సేవలను పొందుతున్నారని పేదలకు సీఎం సహాయం వరంలాంటిదన్నారు.ప్రజల క్షేమమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని,పేద ప్రజలకు భరోసానిస్తున్న ఏకైక ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వమని.పేదల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు.నిరుపేదలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందన్నారు.అనారోగ్యం కారణాలతో ఎవరైన ఇబ్బందులు పడితే నా శాయశక్తులా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో 2వ వార్డు అధ్యక్షులు కన్నయ్య, మైనారిటీ జాయింట్ సెక్రటరీ మాజీదు,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ కింద 121 గ్రామ పంచాయితీల ఎంపిక

-జడ్పీ సీఈఓ జానకిరెడ్డి

వికారాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: స్వచ్ఛత ఈ సేవ కింద 121 గ్రామపంచాయతీలు ఓడీఎఫ్ కింద ఎంపిక చేయడం జరిగిందని జడ్పీ సీఈవో జానకి రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లతో డీఆర్‌డీఓ కృష్ణన్, జిల్లా పంచాయతీ అధికారి మ ల్లారెడ్డితో కలిసి స్వచ్ఛతా ఈ సేవ కార్యక్రమం పై వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిసీఈఓ మాట్లాడుతూ, ఇప్పటికే ఎంపికైన 121 ఓడిఎఫ్ గ్రామపంచాయతీలో చిన్న చిన్న పలు మిగిలి పోయినట్లయితే వాటిని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఓడిఎఫ్ గ్రామాలలో ప్రతిరోజు తడి చెత్త పొడి చెత్తు వేరువేరుగా చేసుకొని తడి చెత్తతో తయారుచేసిన ఎరువు హరితహారం మొక్కల కు వేసేందుకు అమ్మడం వంటివి చేయాలని తెలిపారు. ప్లాస్టిక్, ఇనుము , రాగి, గాజులాంటి వస్తువులన్నీ అమ్మి వాటి నుంచి వచ్చే ఆదా యాన్ని గ్రామపంచాయతీలకు ఆదాయంగా చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రతిరోజు రోడ్లు, మురుగు కాల్వలు శుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. మోరీల చివర ఇంకుడు గుంతలు కట్టించాలని, మురుగు కాల్వల సౌకర్యం లేని ఇండ్లకు వ్యక్తిగత ఇంకుడు గుంతలు కట్టించాలని ఆయన తెలిపారు. మురుగు కాల్వల నుండి వచ్చే వ్యర్థాలు పంట పొలాలకు, చెరువుల్లోకి పోనివ్వకుండా ఇంకుడు గుంతల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు. ప్లాస్టిక్ తో కూడిన చెత్త బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా చూడాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూడాలని అన్నారు. గ్రామంలోని బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడా నీళ్లు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, నీరు నిలిచిన చోట బ్లీచింగ్ పౌడర్ వేయాలని తెలిపారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గ్రామ గ్రామాన సభలు నిర్వహించి ప్లాస్టిక్ వాడడం చేత జరిగే నష్టా లపై ప్రజల అవగాహన కల్పించి గ్రామ సభల ద్వారా తీర్మానం చేసి వీడియోలు, ఫోటోలు డీఆర్‌డీఓ కార్యాలయానికి పంపాలని ఆయన అన్నారు.

వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ జానకిరెడ్డి

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- 10శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయం -తాండూరులో గిరిజనుల సంబరాలు

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు.

తాండూరు, అక్టోబరు 1, ప్రభాతవార్త : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేశారని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప అన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించడంపై శనివారం తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విఠల్‌నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ విఠల్‌నాయక్‌తో పాటు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీప, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పు(నయ్యాం), బషీరాబాద్ మండల అధ్యక్షులు రాములు నాయక్ తదితరులు పాల్గొని కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ కల్పించడం హర్షనీయమన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయితీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ పెంపుపై ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిద గ్రామాల సర్పంచులు, టిఆర్ఎస్ నాయకులు, గిరిజన నాయకులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు

చేవెళ్ల, అక్టోంబర్ 1, ప్రభాతవార్త తెలంగాణ రెండవ తిరుపతిగా పెరుగాంచిన చేవెళ్ళ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఐదవ రోజు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు దేవాయల పూజారి శ్రీపాదు పంతులు అద్వర్యంలో జరిగాయి. శనివారం రాత్రి గరుడ వాహనసేవలో చెవెళ్ళకు చేంది జనం బారులు తీరారు. చెవెళ్ళ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం భక్తులతో నిండిపోయింది. సుమారు మూడు వందల మందితో స్వామి వారు గరుడ వాహన సేవలో మునిగితేలారు. గతంలో ఎప్పుడు కూడ లేని జనం దేవాలయంకురావవడం విశేషం. దేవాలయం ప్రాంగణం మొత్తం భక్తులతో రాత్రి వెళ కలకలాడింది. రాత్రి వెళల్లో భక్తులు అలయానికి వస్తుండంతో భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులను అలయ పూజారి శ్రీపాదు పంతుల కలించారు. అయలంలో పూజలతో పాటు భక్తుల సౌకర్యాలను సమకుర్చడం అ పూజారికి గల చిత్తశుద్ది కన్పింస్తుందని అలయానికి వచ్చిన భక్తులు సేవలు కోనియాడారు. దేవాలయం అభివృద్ధికి ఎంతగానో దాతల ద్వారా నిధులను సమకుర్చి దేవాలయం ప్రాంగణంలో పనులను సైతం చేయించారు. జమ్మికుంట మరమ్మత్తులు, నీటి ట్యాంకులు పిల్లర్స్ వేసి బైటికి వేయించారు. అలయం పరిసర ప్రాంతాల్లో సుమారు 60చెట్లు డ్రిప్ లైన్‌లు వేయించారు. దేవాలయంలోని లోపల భాగంలో ఫ్లోరింగ్ గ్రానైట్‌తో వెయించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో నైరుతి వైపు నీళ్లు వెళ్తున్నాయి. కాని అ వైపును మూసి వెసి ఈశాన్యం వైపు డౌన్ చేసి నీళ్లు అ దిశగా వెల్లే విధంగా పనుల చేయించారు. ఈ విధంగా అభివృద్ధి పనలు చేయించడం మూలంగా దేవాలయానికి భక్తుల తాకిడి పెరిగింది. గతంలో దేవాలయంలో వసతులు లేక భక్తులు ఇబ్బందులు పడుతుండేవారు. ప్రస్తుతం పూజారి శ్రీపాదు పంతుల చోరవతో అలయం అభివృద్ధి చేందడంతో పాటు అలయానికి భక్తుల సంఖ్య విపరితంగా పెరిగిది.

చేవెళ్ల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాయలంలో స్వామి వారిని ఊరెగింపు తీస్తున్న దృశ్యం

స్వామి వారిని కోలాటాలతో ఊరెగింపుగా తీసుకువెళ్తున్న మహిళలు

ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ఆకలి రోజుగా పాటిద్దాం...

- గోడ పత్రికను విడుదల చేసిన టీవీవీయూ రాష్ట్రష అధ్యక్షుడు ప్రభుదాసు

కొందుర్గు, అక్టోంబర్ 1, (ప్రభాతవార్త) : ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 16వ తేదిన ఆకలి రోజుగా పాటిద్దామని తెలంగాణ వ్యవసాయ వృత్తి దారుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లెళ్ల ప్రభుదాసు పిలుపునిచ్చారు. కొందుర్గులో ఆయన అందుకు సంబంధించిన గోడ పత్రికనున విడుదల చేశారు.కార్యక్రమంలో కొందుర్గు, చౌదరిగూడెం మండలాల కోఆర్డినేటర్లు మల్లేపాగ శ్రీనివాస్, తమ్మగల్ల మునేష్, రైతులు పాపిరెడ్డి, మాధవరెడ్డి, యాదయ్య, సుధాకర్‌గౌడ్, శివకుమార్, బుచ్చయ్య, జీవన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

మండల పరిషత్ కార్యాలయం వద్ద బతుకమ్మలతో ఎంపిపి ఇందిర,ఎంపిడిఓ పద్మావతి

ఘట్‌కేసర్ కొండాపూర్ సంస్కృతి కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న దృశ్యం

చౌదరిగూడ ఎన్ఎన్ఆర్‌జిఐలో బతుకమ్మ వేడుకలు

కిసర మండలంలో

కీసర,అక్టోబర్1,ప్రభాతవార్తః తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబించేది బతుకమ్మ పండుగ అని ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబురాలను నిర్వహించారు.మహిళా అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది,మహిళా సంఘాల మహిళలు, ఐకేపి,గ్రామ మహిళలు వేల సంఖ్యలో సాంప్రదాయ బద్దంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మల చుట్టూ లయబద్దంగా చప్పట్లు కొడుతూ పాటలను పాడారు.అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రపంచంలోనే పువ్వులను పూజిస్తూ జరుపుకునే ఏకైక పండుగ తెలంగాణ ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తీపుకువచ్చిందన్నారు.మహిళలను గౌరవించే మన సంస్కృతికి అద్దం పడుతూ ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ మహిళలు వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మావతి,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి, ఎంపిటిసిలు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి,కందాడి ప్రమీల, సర్పంచ్‌లు సుంకరి కవిత జైహింద్‌రెడ్డి,గరుగుల ఆందాలు మల్లేష్,సనాల సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ మండలంలో

ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ ఉత్సవాలు ప్రతీకని సంస్కృతి కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ వేడుకలను మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు, సిబ్బంది ఉత్సాహభరితంగా జరిపారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారు చేసి పాటలు పాడుతూ లయబద్దంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆడారు. సాంప్రదాయ దుస్తులతో కళాశాలకు వచ్చి ఆట పాటలతో విద్యార్థినులు సందడి చేశారు. కళాశాలలో ప్రతి పండుగకు సంబంధించి ప్రాముఖ్యతను తెలియజేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ రమాకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.గోవర్ధన్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శివకేశవరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ అరవిందరెడ్డి, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎన్ఆర్‌జిఐలో

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత విద్యాసంస్థలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. నల్ల నర్సింహ్మారెడ్డి అటానమస్ కళాశాలలో డైరక్టర్ సివి.క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరిపారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారీ చేసి గౌరమ్మను పూజించి పాటలు, పాడుతూ చుట్టూ తిరుగుతూ ఉత్సహంగా కోలాటం ఆడారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతిలో భాగమైన బతుకమ్మ ఉత్సవాలలో ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ క్రిష్ణారెడ్డి తెలిపారు.

దేవరయాంజాల్‌లోని వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు పూజ చేసిన సెంటర్ ఇన్‌చార్జి జానకిరాములు,పాల్గొన్న సిబ్బంది ట్రైనీలు

ఈకార్యక్రమంలో పలు విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శామీర్‌పేట మండలంలో

శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త : దేవరయాంజాల్ గ్రామ పరిధిలో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో యువతీ,యువకులు బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు. శనివారం సాయంత్రం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో బతుకమ్మ సంబరాలను సెంటర్ ఇన్‌చార్జి జానకిరాములు పూజలు చేసి ప్రారంభించారు. కంప్యూటర్, టైలరింగ్, బ్యూటీపార్లర్ పలు ట్రేడులకు సంబంధించిన ట్రైనీలు పాల్గొని బతుకమ్మ ఆటలో పాల్గొన్నారు. బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగ బతుకమ్మ ఆట, కోలాటాలతో, దాండియాలతో ఆనందోత్సహాలతో ఘనంగ జరుపుకున్నారు. ప్రజలు అందరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, యువతీ,యువకులు అధిక సంఖ్యలో వృత్తి నైపుణ్య శిక్షణ పొంది ఉన్నతమైన జీవనోపాధి పొందాలని సెంటర్ ఇన్‌చార్జి జానకిరాములు కోరారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీస్ అబేధా,నస్రీన్,కరుణ,విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ చిత్రాపటానికి క్షీరాభిషేకం

ఎస్‌టీ రిజర్వేషన్ పదిశాతానికి పెంచినందుకు అన్నోజిగూడలో టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: ఎస్‌టీలకు రిజర్వేషన్ ఆరు నుండి పది శాతానికి పెంచినందుకుగాను సీఎం కేసీఆర్ చిత్రపటానికి పోచారం మున్సిపల్ నాయకులు పాలాభిషేకం చేశారు. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో శనివారం మున్సిపల్ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఎస్‌టీ రిజర్వేషన్ పది శాతానికి పెంచినందుకు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజనులకు రిజర్వేషన్లు పది శాతానికి పెంచడమే కాకుండా గిరిజన బంధు పథకం తేవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంటు గొంగళ్ల బాలేశ్ కురుమ, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, కౌన్సిలర్స్ సింగిరెడ్డ సాయిరెడ్డి, సుర్వీ రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, టీఆర్ఎస్ నాయకులు బద్దం జగన్మోహన్ రెడ్డి, నర్రి కాశయ్య, సామల బుచ్చిరెడ్డి, జితేందర్ నాయక్, కేఎం. రెడ్డి, మీసాల రాజేశ్, గోవింద్ నాయక్, గోపాల్ నాయక్, నల్లవెల్లి మురళి, సంతోశ్ నాయక్, తిలక్, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: మండలంలోని అవుశాపూర్‌లో ఇటీవల మృతి చెందిన మెరుపు సురేశ్ గౌడ్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి తరపున ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం శనివారం టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు డొంకెని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు డొంకెని బిక్షపతి గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ ఎలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు కే. వీరేశం, కుశలవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి నాగరాజు, టీఆర్ఎస్ నాయకులు కొట్టి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత మండపం వద్ద భక్తులకు అన్నదానం

నారపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో దసరా శరన్నవ రాత్రోత్సవ వేడుకల సందర్భంగా భక్తులకు వజ్రా ఆస్పత్రి ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న డాక్టర్ జి. ప్రకాశ్ వజ్రా తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 1, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లి వీకర్ సెక్షన్ కాలనీలో దుర్గామాత శరన్నవ రాత్రోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం వజ్రా ఆస్పత్రి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఎండీ. డాక్టర్ గుగులోత్ ప్రకాశ్ వజ్రా మాట్లాడుతూ కాలనీవాసులకు వారం రోజుల పాటు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఎండీ. డాక్టర్ గుగులోత్ ప్రకాశ్ వజ్రా, గుగూలోత్ శ్వేత, స్థానిక నాయకులు సుర్వీ శ్రీనివాస్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

గౌడవెల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ

పంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ సురేందర్ ముదిరాజ్

మేడ్చల్, అక్టోబర్ 1. ప్రభాతవార్త ః మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి ఈశ్వర చంద్రఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా పండుగకు కొత్త బట్టలు పంపినీ చేశారు. గ్రామ సర్పంచ్, ఫౌండేషన్ చైర్మన్ సురేందర్ ముదిరాజ్ శనివారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వినోద్ గౌడ్, నాయకులు రాజు గౌడ్, సుధాకర్, గణేష్ యాదవ్, రవితేజ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు విజయలక్ష్మీ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు మండలాల్లో జరిగిన బతుకమ్మ సంబరాలు

శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయం వద్ద జరిగిన బతుకమ్మ సంబరాలు,పాల్గొన్న ఎంపిపి, వైస్‌ఎంపిపి, ఎంపిటిసిలు,సర్పంచులు, సిబ్బంది, తదితరులు

శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త

శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల ఎంపిడిఓల కార్యాలయాల వద్ద బతుకమ్మ సంబరాలు ఘనంగ జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం వద్ద బతుకమ్మ సంబరాలలో పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సిబ్బంది, మహిళలు పాల్గొని బతుకమ్మ ఆట ఆడారు. బతుకమ్మ సంబరాలలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, వైస్‌ఎంపిపి సుజాత, పలువురు మహిళా ఎంపిటిసిలు, మహిళా సర్పంచులు, సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలు ఘనంగ జరిగాయి. దీనిలో మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్, మహిళా ఎంపిటిసి, మహిళా సర్పంచులు, పలువురు మహిళలు, మహిళా ఉద్యోగులు,మండల అధికారులు, సిబ్బంది పాల్గొని బతుకమ్మ ఆట ఆడి సంబరాలను ఘనంగ జరుపుకున్నారు.

ప్రమాదానికి గురైన బాధితుడికి రాజునాయక్ చేయూత

యాచారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన ముచ్చర్ల వెంకటయ్య ఇటీవల ప్రమాదానికి గురి కావడంతో మాజీ సర్పంచ్ రాజునాయక్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శనివారం రాజునాయక్ భాదితుడి వెంకటయ్యను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భాదిత కుటుంబ సభ్యులు రాజునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు.

రాజునాయక్ తరపున ఆర్థిక సహాయం అందజేస్తున్న యువకులు

భక్తమార్కండేయస్వామి ఆలయంలో కుంకుమార్చన

ఆమనగల్లులోని శ్రీభక్తమార్కండేయస్వామి ఆలయంలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని గుర్రంగుట్టపై ప్రతిష్టించిన శ్రీభక్తమార్కండేయస్వామి ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. దేవి నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. అమ్మవారికి మహిళా భక్తులు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళా భక్తులు హాజరైనారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి నవరాత్రి ఉత్సవాలకు హాజరై శ్రీభక్తమార్కండేయస్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం దేవిమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గోలి శ్రీనివాస్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఆలయ ప్రధాన పూజారులు ఆమనగంటి నాగభూషన్, ఆమనగంటి శరత్‌చంద్ర ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన జరగగా, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎంగలి బాలకృష్ణ, యువజన సంఘం అధ్యక్షుడు మామిడిశెట్టి రవితోపాటు కమిటీ సభ్యులు హాజరైనారు. కార్యక్రమంలో పద్మశాలి మహిళా సంఘం ప్రతినిధులు అప్పం అలివేలు, మ్యాకం కవిత, బావండ్ల సరిత, ఎంగలి భాగ్యమ్మ, అప్పం శ్రీలతతోపాటు అవ్వారి శివలింగం, గాజుల శ్రీను, అప్పం శ్రీను, పున్న వెంకటేశ్, సిరందాసు జగధీశ్వర్, ఎంగ లి రమేశ్, గాజుల సత్యనారాయణ, ఎంగటి ప్రసాద్, ఎంగలి శ్రీధర్, బావండ్ల శంకర్, సతీష్, చంద్రమౌళి, శ్యాం ఉన్నారు.

మండల పరిషత్‌లో బతుకమ్మ సంబురాలు

మండల పరిషత్ కార్యాలయం ముందర బతుకమ్మలతో ప్రజాప్రతినిధులు, మహిళలు

ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం శనివారం సాయంత్రం బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఎంపిపి అనితవిజయ్, జడ్పిటిసి అనురాధపత్యనాయక్, ఎంపిఓ శ్రీలత, మహిళా సమాఖ్య సభ్యురాళ్ళు, పొదుపు సంఘాల మహిళలు, కార్యాలయ మహిళా సిబ్బంది బతుకమ్మ ఆటను ఆడి సందడి చేశారు. పూలతో బతుకమ్మలను పేర్చి కార్యాలయ ఎదుట బతుకమ్మలను పెట్టి చుట్టూ చేరి ప్రత్యేక గీతాలతో బతుకమ్మ ఆట ఆడారు. అనంతరం పూజలందుకున్న బతుకమ్మలను స్థానిక సురసముద్రం చెరువులో నిమజ్జనం చేసి వేడుకలను ముగించారు. కాగా బతుకమ్మ సంబురాలతో కార్యాలయ ఆవరణలో పండగ వాతావరణం నెలకొన్నది. కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకట్రాములు, డిసిసిబి డైరెక్టర్, పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, ప్రముఖ సంఘ సేవకులు పాపిశెట్టి రాము, పాపిశెట్టి కళ్యాణి, సరితపంతునాయక్, సోనశ్రీనునాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆకుతోటపల్లిలో రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నీ ప్రారంభం

ఆమనగల్లు, అక్టోబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో శనివారం రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టోర్నిని గ్రామ సర్పంచ్ శ్రీపాతి రజితశ్రీనివాస్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, చైర్మన్ సుంకిని రాఘవేందర్‌రెడ్డి సోదరుడు వరప్రసాద్‌లు ముఖ్య అథితిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి మ్యాచ్‌లను ప్రారంభించారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలని సర్పంచ్ రజితశ్రీనివాస్‌రెడ్డి ఆకాక్షించారు. క్రీడల నిర్వహణతో సందడి నెలకొని గ్రామీణ ప్రాంతాలలో ఆటల పట్ల యువతకు, పిల్లలకు ఆసక్తి పెరుగుతుందన్నారు. దాదాపు 40 జట్లు టోర్నిలో పాల్గొనడం హర్షించదగినదన్నారు. ఐక్యత ఫౌండేషన్ సేవలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు గన్నోజు సత్యం, చంద్రశేఖర్, కానుగుల శేఖర్, కొండల్, రమేశ్, యూసుఫ్, గోవిందు, కొండయ్య, కంబాలపల్లి బాలు, కానుగుల మల్లేశ్, మహముద్, హాజి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి పంచాయతీ సిబ్బందికి దసరా సందర్భంగా శనివారం నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త ఏనుగు మల్లేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. (ఘట్‌కేసర్ రూరల్, ప్రభాతవార్త)

మేడ్చల్ ఘనంగా సద్దుల బతుకమ్మ

-ఏడు రోజులకే పండుగ వేడుకలు

మేడ్చల్‌లో నిర్వహించిన సద్దుల బతుకమ్మలో పాల్గొన్న మహిళలు

మేడ్చల్, అక్టోబర్ 1. ప్రభాతవార్త ః

మేడ్చల్ పట్టణంలో సద్దుల బతుకమ్మ పండుగను శనివారం వైభవంగా జరుపుకున్నారు. సద్దుల బతుకమ్మను రాష్ట్రం అంతటా తొమ్మిది రోజులకు జరుకుపుకుంటుండగా మేడ్చల్ మాత్రం ఏడు రోజులకే ఈ పండుగను జరుపుకోవడంవిశేషం. పండుగ సందర్భంగా మహిళలు పట్టణంలోని ప్రధాన కూడళ్లల్లో పెద్ద బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట ఆడారు. అనంతరం బుతుకమ్మలతో ఊరేగింపుగా మేడ్చల్ పెద్ద చెరువు,ఎర్ర చెరువు వద్దకు తీసుకెళ్లి అక్కడ ఏర్పాటు చేసిన గ్రౌండుల్లో మహిళంతా పెద్దఎత్తున బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయా చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ పండుగ సందర్భంగా మున్సిపల్ ఆధ్వర్యంలో చెరువుల వద్ద ఏర్పాట్లు చేశారు. ఈ పండుగ వేడుకలో మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మహిళ కౌన్సిలర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, మున్సిపల్ టీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్,కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దొంగతనాల నివారణకు ప్రజల అప్రమత్తత అవసరం

-పండుగలకు ఊరు వెళ్లె వారు జాగ్రత్తలు పాటించాలి

-శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్

శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త : దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగ ఉండాల్సిన అవసరం ఉందని, దసరా పండుగ, దీపావళి పండుగలకు గ్రామాలకు (ఊర్లకు) వెళ్లె వారు విలువైన బంగారు,వెండి ఆభరణాలు,డబ్బులు లాకర్లలో లేదా రహస్య ప్రదేశంలో భద్రపరుచుకోవాలని శామీర్‌పేట పోలీస్ ఇన్స్‌పెక్టర్ సుధీర్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన పేర్కొంటూ పండుగల కోసం ఊర్లకు వెళ్లె వారు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ గల తాళం అమర్చుకోవటం మంచిదన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సమాచారం తప్పక ఇవ్వాలని సూచించారు. కాలనీల్లో, గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో సెల్‌నెంబరు 9490617142కు సమాచారం ఇవ్వాలన్నారు. లేదా 100నెంబర్‌కు తప్పనిసరిగా డయల్ (ఫోన్) చేయాలని ఆయన సూచించారు. ద్విచక్రవాహనాలకు తప్పనిసరిగా తాళాలు వేయాలని, మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా మీ ఇంట్లో ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలను కూడ ఎప్పటికపుడు సరి చూసుకోవాలని ఆయన వివరించారు. ఇంట్లో లేనపుడు చెత్తచెదారం లేకుండ చూసుకోవాలని, న్యూస్‌పేపర్లు, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండ చూడాలన్నారు. వాటిని గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. బయటకు వెళ్లెటపుడు లోపల, బయట కూడ లైట్లు వేసి ఉంటే మంచిదన్నారు. ఇంట్లో ఉండకుంటే ఇరుగుపొరుగు వారిని గమనించాలని చెప్పటం మంచిదని అన్నారు. అల్‌మారా, కబోర్డు తాళాలు రహస్య ప్రాంతాల్లో పెట్టుకోవాలన్నారు. ఇంటికి సంబంధించిన తాళాలు కామన్ ఏరియాలో పెట్టవద్దన్నారు. ఊరికి వెళ్లె సమయంలో నమ్మకం ఉన్న వారికి మాత్రమే సమాచారం ఇవ్వాలి తప్ప వేరే వాళ్లకు సమాచారం తెలియకుండ ఉండాలన్నారు. పంక్షణ్‌లకు, గుడికి వెళ్లె సమయంలో ఆభరణాలు వేసుకుని వెళ్లితే తగు జాగ్రత్తలు పాటించాలని, సొషల్ మీడియాలో మీరు బయటకు వెళ్లిన విషయాన్ని ఇతరులకు షేర్ చేయరాదని, చేయటం మంచిది కాదని శామీర్‌పేట సిఐ సుధీర్‌కుమార్ వివరించారు. దొంగతనాలు జరగకుండ ఉండటానికి ప్రజలు అప్రమత్తంగ ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

నేడు దేవరయాంజాల్, అలియాబాద్ గ్రామాల్లో మెగా రక్తదాన శిబిరాలు

శామీర్‌పేట, అక్టోబరు 1, ప్రభాతవార్త

దేవరయాంజాల్, అలియాబాద్ గ్రామాల్లో అక్టోబరు 2 తేదీన జాతిపిత మహాత్మాగాంధీ, లాల్‌బహద్దూర్‌శాస్త్రిల జయంతిని పురస్కరించుకుని యువకులు, నిర్వాహకులు మెగా రక్తదాన శిబిరాలు నిర్వహి స్తున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం ఉదయం మెగా రక్తదాన శిబిరం యూత్ ఆధ్వర్యంలో జరుగనున్నట్లు బిటెక్ సాయి పేర్కొన్నారు. యువకులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అందరు పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగ శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తలసేమియా బాధిత చిన్నారుల కోసం అక్టోబరు 2న (ఆదివారం) లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి సందర్భంగ ప్రభం జనం ఫేస్‌బుక్ గ్రూపు ఆధ్వర్యంలో జై హనుమాన్ గుడ్‌విల్స్ యూత్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించటం నిర్వాహకులు, సంబంధితులు పవన్‌కుమార్ ముంబరస్ పేర్కొన్నారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మెగా రక్తదాన శిబిరం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4వరకు జరుగుతుందన్నారు. ఈ శిబిరానికి యువకులు. సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంధసంస్థల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని రక్తదానం చేసి చిన్నారుల ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు.

మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి: సర్పంచ్ హబీబుద్దీన్

మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

యాచారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కొత్తపెల్లి గ్రామానికి చెందిన తలారి సత్తమ్మ హైద్రాబాద్‌లోని గచ్చిబౌలిలో ఔటర్ రింగ్ రోడ్డుపై పనిచేస్తుండగా భారీ వర్షానికి చెట్టు కూలీ ప్రమాదవశాత్తు మృతి చెందారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి విపత్తు కింద ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. శనివారం సత్తమ్మ మృతదేహాన్ని సందర్శించి భాదిత కుటుంబాన్ని గ్రామ సర్పంచ్ హబీబుద్దీన్, ఉపసర్పంచ్ జగన్, స్థానిక నాయకులు గుండాలు, తలారి మల్లేష్, సిపిఎం నాయకులు ఆలెంపల్లి నర్సింహ పరామర్శించారు.

వ్యర్థ పదార్థాలతో విద్యుత్‌ను తయారు చేసుకోవటం ప్రశంసనీయం : చైర్మన్ రాజేశ్వర్‌రావు

తూంకుంట మున్సిపాల్టీ, బిట్స్‌ఫిలానీ క్యాంపస్‌తో ఘన వధార్థాల వ్యర్థాలతో బయోగ్యాస్ నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయటానికి వ

సీనియర్ ఓటర్‌ను సన్మానించిన తహసీల్దార్ కృష్ణ



తలకొండపల్లిలో సీనియర్ ఓటర్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ కృష్ణ

తలకొండపల్లి అక్టోబర్1,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం సీనియర్ ఓటర్‌ను తహసీల్దార్ కృష్ణ సన్మానించారు.మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ ఓటర్ పుల్లారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కృష్ణ మాట్లాడుతూ...మండలంలో సీనియర్ ఓటర్ కావడంతో పుల్లారెడ్డిని సన్మానించినట్లు తెలిపారు.తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ లిస్టు ఆధార్ కార్డు లింక్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అందరూ బీఎల్‌లు చురుకుగా పని చేస్తున్నట్లు ఆయన తెలిపారు.మండలంలో ఇప్పటి వరకు 70 శాతం వరకు ఓటర్ లిస్టు ఆధార్ లింకు పూర్తయిందని త్వరలోనే మొత్తం పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ శ్రీనివాస్,నియరెస్ట్ బాలవర్ధన్ ,ఆర్ఐ మంజుల తదితరులు పాల్గొన్నారు.

మామిళ్ళ చెన్నయ్యకు నివాళులర్పించిన గులాబి నేతలు

చెగూరులో చెన్నయ్యకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే తనయుడు కేశంపేట ఎంపిపి రవిందర్ యాదవ్

నందిగామ అక్టోబర్1,ప్రభాతవార్త : నందిగామ మండలంలోని చెగూరులో తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందిన మామిళ్ల చెన్నయ్య దశదిన కర్మ ప్రత్యేక సభలో ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌తో పాటు టిఆర్ఎస్, కాంగ్రెస్ ,బిజెపి పార్టీలకు చెందిన పలువురు నాయకులు హాజరై నివాళులర్పించారు.చెగూరులోని వినాయక గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సంతాపం సభకు ఎమ్మెల్యే హాజరై చెన్నయ్య చిత్రపటంపై పూలు చల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...యువ నాయకుడు చెన్నయ్య మృతి టిఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వెడుకున్నారు.నివాళులర్పించిన వారిలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,ఎమ్మెల్యే తనయుడు వై.రవిందర్ యాదయ్య,కేశంపేట జడ్పిటిసి,తాండ్ర విశాలరెడ్డి,కొత్తూరు ఎంపిపి.మధుసూధన్ రెడ్డి,నందిగామ మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ కోస్గి శ్రీను,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,నాయకులు బి.దేవేందర్ యాదవ్,ఎమ్మె సత్యనారాయణ, చెగూరు సింగిల్ విండో చైర్మన్ అశోక్,వైస్ చైర్మన్ పద్మారావు,గూడూరు సర్పంచ్ బి.సత్తయ్య,బండి రాజు,శేఖర్,జాంగారి రాములు,మల్లపురం యాదయ్య,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

తలకొండపల్లి అక్టోబర్1,ప్రభాతవార్త : ఎస్ఎఫ్ఐ మండల నూతన కమిటీని ఎన్నికున్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ నూతన కమిటిని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా బి ఆదర్శ్,కార్యదర్శిగా ఇస్తావత్ మహేష్,ఉపాధ్యక్షుడిగా ఎండి సమద్.బి.తిరుపతి,అంజలి,రవితేజ సహకార దర్శి సోయల్ మౌనిక నరేష్,ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులుగా ప్రశాంత్ నరేష్ శివ హరికృష్ణ,గణేష్‌లను కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కమిటీలో భాగంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ...చదువుతూ పోరాడు చదువుకై పోరాడు విద్యార్థి సమస్యలపై సమస్యల పోరాటాలు చేయడంలో ఎస్ఎఫ్ఐ ముందుగా ఉంటుందని విద్యార్థులను అంటిపెట్టుకొని సమస్యల పోరాటాలు చేస్తూ నీతి నిజాయితితో ముందుకు నడుస్తుందని విద్యార్థులు విద్యారంగంలో వస్తున్న విధానాలను వ్యతిరేకించి సమాజ కోసం విద్యార్థులు పండాలని తోడంపడాలని ఆయన అన్నారు.కమిటీ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అరుణ్ మల్లేష్,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీను,రాజు,అజిత్,పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి అక్టోబరు1,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీకి చెందిన మామిళ్ల పల్లి జలంధర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 32వేల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్,ఎంపిటిసి సరిత గణేష్,జైపాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య, ఆలేటి నారాయణచనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో పేదలకు లబ్ధి

-బతుకమ్మ చీరల పంపిణీలో ఎమ్మెల్యే

నందిగామ అక్టోబర్1,ప్రభాతవార్త : సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రధాత సిఎం కెసిఆర్ ఆడపడుచులకు పెదన్నగా మారి,మహిళల ఆత్మగౌరవం కోసం కృషి చేస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అన్నారు.శనివారం నందిగామ మండలం చాకలిధని గుట్ట తండాలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో గిరిజన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశంలో ఎక్కడ లేని విధంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సిఎం కెసిఆర్ దేశానికి ఆదర్శమైయ్యారని అన్నారు. గిరిజనులకు 10శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ నోటిఫికేషన్,గిరిజనబంధు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అంతకుముందు మేకగూడలో ఎమ్మెల్యే బతుకమ్మ చీరలు పంచారు.ఈ కార్యక్రమంలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,కొత్తూరు ఎంపిపి మధుసూధన్‌రెడ్డి,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజులారెడ్డి,వైస్ ఎంపిపి ఎం.మంజుల ,ఉప సర్పంచ్ విస్లావత్ రాణి ,ఎంపిడివో బాల్ రెడ్డి,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి,వార్డు సభ్యుడు శ్రీను నాయక్,నాయకులు కిషన్ నాయక్, తులసిరాం,విజయ్ నాయక్,సోమ్లా నాయక్,ఎం.రవి నాయక్,మేకం రాజు,కుమ్మరి వెంకటేష్,ఎండి ఖాదర్,షాద్‌నగర్ ఎఎంసి డైరెక్టర్ విస్లావత్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

చాకలిధని గుట్ట తండాలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

షాబాద్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న మహిళలు

తుమ్మలపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న గ్రామస్తులు

అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీర్లపల్లి శంకర్.

ఘనంగా దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు

షాబాద్ మండలంలో

షాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు షాబాద్ మండలంలోని షాబాద్, కుమ్మరిగూడ, మల్లారెడ్డిగూడ, హైతాబాద్, తాళ్లపల్లి, సర్దార్‌నగర్ గ్రామాల్లో శనివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి మంటపాలు విద్యుత్ కాంతులతో అలంకరించారు. గ్రామస్థులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జిల్లెడు చౌదరిగూడ మండలంలో

జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 1, (ప్రభాతవార్త): జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగ అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవిగా భక్తులకు ధర్శణమిచారు. తుమ్మలపల్లి గ్రామంతో పాటు మండలంలోని గాలిగూడ, పెద్ద ఎల్కిచర్ల, వీరన్నపేట, చౌదరిగూడ, చేగిరెడ్డి ఘనాపూర్, తదితర గ్రామాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి ఉత్సవ కమిటీ సభ్యులు సంతోష్ కుమూర్, నర్సింహులు, శ్రీనివాస్, శేఖర్, చింటు, హరికృష్ణ, శ్రీశైలం, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ మున్సిపల్‌లో

షాద్‌నగర్, అక్టోబర్ 1, (ప్రభాతవార్త) : దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని బైపాస్‌లో వెలసిన బంగారు మైసమ్మ ఆలయంలో 6వ రోజు దేవి పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ మహాలక్ష్మీ దేవి ఆలంకరణ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుడు అందె మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి దయ వల్ల నియోజకవర్గంలోని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బంగారుమైసమ్మ ఆలయం దినదినాభివృద్ధి చెందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం అందె మోహన్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వీర్లపల్లి శంకర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, యాదయ్య, బసుమప్ప, పెద్ది రాజన్న, శ్రీనివాస్, బాలరాజ్‌గౌడ్, లింగారెడ్డిగూడెం శ్రీకాంత్‌రెడ్డి, చేగూరు శ్రీశైలం, గంగమోని సత్తయ్య, బుగ్గనకూడ శ్రావణ్, రాజేష్, రాయికల్ శ్రీనివాస్, పురుషోత్తంరెడ్డి, లింగారం యాదయ్య, అలీఖాన్, ప్రదీప్, అందె శ్రీకాంత్, అంజి, సీతారాం, ఆశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఫరూఖ్‌నగర్ మండలంలో

షాద్‌నగర్, అక్టోంబర్ 1, (ప్రభాతవార్త) : అమ్మవారి అనుగ్రహం ఉంటే సిరిసంపదలతో పాటు సుఖసంతోషాలతో ఉంటామని ఫరూఖ్‌నగర్ మండల జడ్పీటీసీ వెంకట్ రాంరెడ్డి అన్నారు. దేవిశరన్నవరాత్రుల్లో భాగంగా ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో వెలసిన అంబభవాని ఆలయంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో శనివారం ఫరూఖ్‌నగర్ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హోమాలు చేయడం ద్వార ప్రతికూలమైన అంశాల నుంచి మనకు విముక్తి కలుగుతుందని అన్నారు. ఈ హోమంలో జడ్పీటీసీ దంపతులతో పాటు, ఎలికట్ట ఎంపీటీసీ శ్రీశైలం దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లు పట్టణంలో

ఆమనగల్లు,అక్టోబర్01, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం నాటికి 6వ రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాల ఆరవరోజు అమ్మవారు భక్తులకు గాయత్రిదేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, సుద్దకల్ సర్పంచ్ వెంకటేశ్వర్‌గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, కోఆప్షన్‌మెంబర్ మేడిశెట్టి శ్రీధర్, గోరటి నర్సింహ్మాలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త అథితులను శాలువాతో సత్కరించి అమ్మవారి చిత్రపటాలను అందజేశారు. అలాగే ఉత్సవాలలో భాగంగా 6వరోజు సామూహిక వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు వ్రతాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మికశోభను సంతరించుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేయడంతో ఆలయ పరిసరాలు భక్తులతో రద్దిగా దర్శనం ఇచ్చింది.

హోమంలో పూజలు చేస్తున్న జడ్పీటీసీ దంపతులు

ఆమనగల్లులోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

అమ్మవారిని దర్శనం చేసుకుని తీర్థప్రసాదం స్వీకరించారు. మహిళా భక్తులు అమ్మవారి ముందు పారాయణం ఆలపించారు. కాగా ఆలయ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాలలలో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. అన్నదానం, మంచినీటి వసతి కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రస్టి బికుమాండ్ల యాదయ్య, బికుమాండ్ల నర్సింహ్మా, నటరాజ్‌యాదయ్య గుప్త, మెండెం చంద్రశేఖర్,బికుమాండ్ల సిద్దార్థ, బికుమాండ్ల శ్రీనివాస్, జూలూరి గోపాల్‌గుప్త, దొంతు పెంటయ్య, మంచుకొండ విష్ణు, నర్సింహ్మా, రాజలింగం, విజయ్, అర్థం లక్ష్మయ్య, మల్లేశ్, బికుమాండ్ల అనుధీప్, వెంకటేశ్‌గుప్త తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో తెలంగాణ పండుగలకు కళ

ఎంపీడివో కార్యాలయం ఎదుట ఘనంగా బతుకమ్మ సంబరాలు

మొయినాబాద్ అక్టోబర్ 1, ప్రభాతవార్త : తెలంగాణ ఆడపడుచులందరు మొయినాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు, మండలంలోని ఆయా గ్రామాలనుండి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆడపడుచులు అందరు పెద్ద ఎత్తున గౌరమ్మను పూవులతో పేర్చి తీసుకోచ్చారు, ఒకోక్కరిగా తీసుకోచ్చిన బతుకమ్మలను ఒక చోట చేర్చి అందరు కలిసి బతుకమ్మ పాటలతో అంగరంగ వైభవంగా ఆడిపాడి ఆనందించారు, చిన్నలు పెద్దలు అందరు కలిసి బతుకమ్మల ఆటపాటలతో ఆడిపాడారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చేవెళ్ల ఎమ్మేల్యే కాలే యాదయ్య హజరయ్యారు, ఆడపడుచులందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత ముఖ్యమంత్రి కేసిఆర్ మన తెలంగాణ సాంప్రదాయాలను, సాంస్కృతులను కాపాడుతూ అధికారికంగా ప్రభుత్వం తరుపున తెలంగాణ పండుగలను నిర్వహిస్తుందన్నారు, ఆడపడుచులకు బతుకమ్మల పండుగను ఒక కానుకగా తెలంగాణ ఆడపడుచులకు అండగా ఉండి బతుకమ్మ పండుగలను నిర్వహిస్తున్నారన్నారు, ఆడపడుచులకు టీఆర్ఎస్ ప్రభుత్వం, కేసిఆర్ అండగా ఉంటుందన్నారు, బతుకమ్మ పండుగతకు టీఆర్ఎస్ ప్రభుత్వం చీరల పంపిణి కార్యక్రమం చేపట్టిందన్నారు, నేడు తెలంగాణలో ఏక్కడ చూసిన బతుకమ్మ సంబరాలతో కళ్లకల్లాడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, ఎంపీడివో సంధ్య, ఎంపీడివో కార్యాలయ ఉద్యోగులు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసిలు, ఆడపడుచులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల ఉపాధ్యాక్షుడు జేవంత్, డప్పురాజు, ఎంపీటీసీ, పర్పచచ్‌లు పాల్గొన్నారు.

బతుకమ్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య

మదాయపల్లి గ్రామంలో బతుకమ్మ చీరలు పంపిణీ

మహిళలకు చీరలు అందజేస్తున్న సర్పంచ్,తదితరులు

తలకొండపల్లి అక్టోబరు1,ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దసరా కనుకగా అందజేస్తున్న బతుకమ్మ చీరలను తలకొండపల్లి మండల పరిధిలోని మాదాయపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ హైమావతి రామస్వామి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి రామస్వామి,ఉప సర్పంచ్ జయమ్మ వార్డు సభ్యులు పద్మమ్మ,సుధాకర్,యాదయ్య,శాంతయ్య,సెక్రటరీ మహేష్,మహిళా సంఘం అధ్యక్షురాలు మహేశ్వరి బుక్కు కీపర్ రాని గ్రామ మహిళలు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎంపిపి,వైద్య సిబ్బంది

తలకొండపల్లి అక్టోబరు1,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ శారద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ప్రపంచంలో ఎక్కడైనా పువ్వులతో దేవున్ని పూజిస్తారు.కానీ పువ్వులనే దేవుళ్లుగా భావించే గొప్ప సంస్కృతతి కలిగిన మన తెలంగాణ సాంప్రదాయాన్ని నలుమూలలా చాటిచెప్పే పండుగ ఈ బతుకమ్మ పండుగ ఆడపడుచులందరూ ఎంతో సంబరంగా రంగురంగుల చీరలతో ముస్తాబయి.కులమత బేదాలు లేకుండా ఆటపాటలతో సంతోషంగా జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా అందరికి శుభాకాంక్షతు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతియ్య,ఎంపిటిసి హేమరాజు,డాక్టర్ శారద,సూపరల్ వైజర్ మల్లేశ్వరి,తలకొండపల్లి,గట్టుఇప్పలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

గిరిజన బాంధవుడు కెసిఆర్ : కేతావత్ రాము నాయక్

శంషాబాద్ అక్టోబర్1,ప్రభాతవార్త : గిరిజన బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని గతంలో ఏ ప్రభుత్వం చేయని సేవలు గిరిజనులకు ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్నామని బంజారా సంఘం రాష్ట్ర నాయకుడు కేతావత్ రాము నాయక్ పేర్కొన్నారు.గిరిజనుల రిజర్వేషన్‌ను ఆరు శాతం నుండి 10శాతానికి పెంచుతూ జీవో జారి చేసిన గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు అని ఆయన పేర్కొన్నారు.గిరిజనుల రిజర్వేషన్లను పెంచిన సందర్భంగా రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,శంషాబాద్ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్,సమక్షంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.గత ఎనిమిది సంవత్సరాలుగా రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని గిరిజనులు చేసిన పోరాటానికి స్పందించిన సిఎం జీవోను జారీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు.ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో కెసిఆర్ చిత్తశుద్ధితో వ్యవహరిస్తారని అందులో భాగంగానే గిరిజనులకు న్యాయం జరిగే విధంగా జీవో తీసుకురావడం ద్వారా తమ జాతికి ఎనలేని మేలు జరుగుతుందని కేతావత్ రాము నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాలమాకుల ఎంపిటిసి సరిత రవి నాయక్,లంబాడా హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఉమ్లా నాయక్,గిరిజన నాయకులు లాలా సింగ్ ,శివరాం నాయక్,రాజు నాయక్, లాలూ నాయక్,సేవియానాయక్,నర్సింగ్ దేవా,శ్రీనివాస్ నాయక్,పాల్గొన్నారు.

సాయిబాబా దేవాలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

శంషాబాద్ అక్టోబర్1,ప్రభాతవార్త : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని కిషన్ గూడ ప్రభావ ఎంక్లేవ్‌లో ఉన్న శ్రీ సాయిబాబా ఆలయం ఆవరణలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆలయ ధర్మకర్త జి తేందర్ రెడ్డి సహకారంతో కాలనీవాసులు నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ అమ్మవారి కీర్తనలు భజనలు చేస్తూ ఆకట్టుకుంటున్నారు.ప్రభవ ఎంక్లేవ్‌లోని సాయిబాబా ఆలయంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల నిర్వహించడం ఇదే మొదటిసారి,దీనితో కాలనీవాసులతో పాటు కిషన్ గూడ, ఉట్‌పల్లి,తుండుపల్లి,శంషాబాద్ తదితర బస్తీలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వేడుకల్లో పాల్గొంటున్నారు.మహిళలు భక్తిశ్రద్ధలతో కోలాటం దాండియా నృత్యాలు చేస్తూ భక్తిలో పరవశం పొందుతున్నారు.

అమ్మవారి పూజలో పాల్గొన్న మహిళలు

గూడూర్‌లో జీవన ఎరువుల ప్రదర్శన

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొత్తూర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన గూడూరు గ్రామంలో జీవన ఎరువులు ఏ విధంగా వినియోగించుకోవాలని అనే అంశంపై వ్యవసాయ కళాశాల దత్తత గ్రామ కమిటీ సభ్యులు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో జీవన ఎరువులను పశువుల పెంటలో కలిపి దుక్కిలో కలియదున్నాలనే అంశంను రైతులకు సవివరముగా ప్రదర్శించడం జరిగింది. జీవన ఎరువుల వలన భూమిలో ఉండే వివిధ పోషకాలు మొక్కలకు అందుబాటులోకి వస్తాయని వివరించడం జరిగింది. 500గ్రాముల జీవన ఎరువును 100కిలోల పశువుల పెంటలో కలిపి ఒక ఎకరం భూమిలో కలియదున్నాలన్నారు. ఈకార్యక్రమంలో అసోసియేట్, దత్తత గ్రామ కమిటీ చైర్మెన్ డాక్టర్ సి.నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ బ్యాగరి సత్తయ్య, గ్రామ రైతులు, దత్తత గ్రామ కమిటీ సభ్యులు డాక్టర్ కె.శైలజ, డాక్టర్, శకుంతలాదేవి, దత్తత గ్రామ కమిటీ శాస్త్రత్తలు పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతున్న రాపోలు నర్సింలు

షాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : వీఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు నర్సింలు డిమాండ్ చేశారు. గత 69 రోజులుగా వీఆర్ఏలు చేస్తున్న నిరవదిక సమ్మెకు ఆయన శనివారం మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వీఆర్ఏలకు పే స్కేల్ జీవో జారీ చేయాలని, అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో షాబాద్ వీఆర్ఏ సంఘం మండల అధ్యక్షులు పెంటయ్య, ప్రధాన కార్యదర్శి రాములు, లక్ష్మణ్, నిరంజన్, అంజయ్య, మహేందర్, వెంకటేష్, నర్సింలు తదితరులు ఉన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ధ్యేయం

బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఉపసర్పంచ్

షాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ముద్దెంగూడ సర్పంచ్ కుర్వ జయమ్మసుదర్శన్, ఉపసర్పంచ్ సామ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ముద్దెంగూడ అనుబంధ గ్రామమైన ఎర్రోనిగూడలో లబ్దిదారులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ చీరలను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు ఉన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ

బ

క్షేత్రస్థాయి పంటలను పరిశీలించిన ఏఓ పద్మావతి

.పత్తిపంటను పరిశీలిస్తున్న ఏఓ పద్మావతి

బొంరాస్‌పేట్,అక్టోబర్1,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ళ,ఎన్కేపల్లి గ్రామాలలో అధిక సాంద్రత పద్ధతుల్లో సాగు చేసిన పత్తిపంటను పరిశీలించారు.పత్తిపంటను పరిశీలించి అక్కడ క్కడ మొక్కలు ఎర్రగా మారడం,గూడరాలడంను గుర్తించడం జరి గింది.దీని నివారణ కోసం రైతులు మెగ్నీషియం సల్ఫేట్ బోరాన్ ప్లస్ ప్లాన్‌ఓపిక్స్‌ను కలిపి స్ప్రే చేయడంవలన నివారించుకోవచ్చని సూచించారు.రసంపీల్చే పురుగుల నివారణకు అసిఫిట్, ఇమిడా క్లోప్రిడ్ 15రోజుల వ్యవధిలో రెండుసార్లు స్ప్రే చేసుకోవాలని రైతు లకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ నరేందర్, ఏఈఓలు హేమ,మొయినుద్దీన్ రైతులు పాల్గొన్నారు.

రైతుల సహకారం ఉంటేనే సంఘం అభివృద్ధి సాధ్యం

-ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి

లబ్ధిదారుకు చెక్కును అందజేస్తున్న చైర్మెన్ విష్ణువర్ధన్‌రెడ్డి

పెద్దేముల్, అక్టోబరు 1, ప్రభాతవార్త: రైతుల సహకారం ఉంటేనే సంఘం అభివృద్ధి సాధ్యమని ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణు వర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తు తం అప్పుగా ఉన్న రూ. 11 కోట్ల నుంచి 14 కోట్ల రుణం పెంచేం దుకు ఎస్‌బిఐకు ప్రతిపాదనలు పంపామని అన్నారు. రూ. 14 కోట్లు ఇస్తేనే పాత రుణాలు రెన్యువల్ చేయడంతో పాటు కొత్త రు ణాలు ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందని అన్నారు. ప్రసుత్తం సొసైటికి రూ.50 లక్షలు రుణాలు మంజూరు అయ్యాయని, వాటి తో పాత రుణాలు రెన్యువల్‌తో పాటు కొత్త రుణాలు ఇస్తామని అ న్నారు. పెద్దేముల్ సొసైటికి రెగ్యులర్ యండిని నియమించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్‌బిఐకు పంపిన ప్రతిపాదనలు ఆచరణలోనే కాని అమలు కావడంలేదని ఆందోళన వ్యక్తంచేశా రు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని, రైతుల సహ కారంతోనే సంఘ అభివృద్ధి సాధ్యమని అన్నారు. అనంతరం రుణమాఫీ చెక్కులను లబ్దిదారులకు అందజేసారు. ఈ కార్యక్ర మంలో తాండూరు ఎస్‌బిఐ(ఏడిబి) యండి మల్లికార్జున్, పెద్దేము ల్ సొసైటి మేనేజర్ మురళిగౌడ్, డైరెక్టర్లు ఎస్.నారాయన్‌రెడ్డి, టి.బస్వరాజ్, కోహీర్ రవిశంకర్, చెక్కల దస్థప్ప, గేమ్యానాయక్, గోపాల్, వై. వెంకటయ్య, సొసైటి సిబ్బంది ఫయాజ్, ప్రవీన్, పెంటప్ప, మానెప్ప తదితరులు పాల్గొన్నారు.

ఔషధ భోజనం అందరికి మంచిది : మారుతీ కిరణ్

పూడూరు మండలం దామగుండంలో వనమూలికలతో కూడిన ఔషధ భోజనం స్వీకిస్తున్న బిజేపీ నాయకులు

పూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :

ఔషధ భోజనం అందరికి మంచిదని రాష్ట్ర కిసాన్‌మోర్చా ఉపాధ్య క్షులు బూనేటి మారుతీ కిరణ్ అన్నారు.శనివారం పూడూరు మం డల కేంద్రం సమీపంలోని దామగుండం ఆవరణలో నిత్యానం దస్వామి వనమూలికలతో తయారు చేయించిన ఔషధ భోజనాన్ని బిజెపి కార్యకర్తలతో కలిసి ఆరగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమూలికలతో కూడిన భోజనం చేయడంవల్ల మనుషులు ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,మల్లేశం పటేల్,మండల పార్టీ అధ్యక్షుడు జాజుల అనీల్ ముదిరాజ్,నిత్యా నందస్వామి,సీనియర్ నాయకులు రవియాదవ్, పరమాన్ దాస్, జనార్ధన్‌రెడ్డి,బాలకిష్ణారెడ్డి, అంజనేయులు,అనీల్,పాల్గొన్నారు.

ఆడపడుచులకు పెద్దన్నగా సిఎం కెసిఆర్

- వైస్ ఎంపిపి,సంర్పంచ్

నిజాంపేట్ మేడిపల్లిలో మహిళలకు చీరలను అందజేస్తున్న వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి,సర్పంచ్ పెంటమ్మ,నాయకులు నర్సింహ్మ తదితరులు

పూడూరు, అక్టోబర్ 1, ప్రభాతవార్త :

ఆడపడుచులకు పెద్దన్నగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి,సర్పంచ్ పెటమ్మలు పేర్కొన్నారు. శనివా రం పూడూరు మండలం పరిధిలోని నిజాంపేట్ మేడిపల్లి గ్రామా ల్లో నూతనంగా మంజూరీ అయిన ఆసరా పించిన్ ప్రొసీడింగ్ స్మా ట్‌కార్డులను,మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి,సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ... ఆసరా పించిన్ల కోసం 65 సంవత్సరాల నుండి 57 సంవత్సరాలకు కుదించడం గర్వించదగ్గ విషయం అన్నారు.మిగతావారు కూడా నిరుత్సాహ పడకూడదని,ఎలాంటి పైరవీలకు తావు లేకుండా మీసేవాలో ధరఖాస్తు చేసుకుంటే మం జూరీ అవుతుందని వివరించారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందని,గతంలో ఏ ప్రభు త్వం ప్రవేశ పెట్టని పథకాలను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిం దన్నారు.ప్రజల తాగు.సాగునీటికోసం మిషన్ భగీరథ,మిషన్ కాక తీయ,రైతులకు రైతుబంధు,రైతుభీమా వంటి పథకాలను అమలు పరుచడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కృషిరత్న అవార్డు గ్రహిత సిహెచ్ నర్సింహ్మ,గ్రామ రైతు సమన్వయ సమి తి అధ్యక్షుడు వినయ్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఆలమయ్య, టిఆ ర్ఎస్ పార్టీ నాయకులు ఆయూబ్‌జానీ,కె బాలు,డీలర్ కృష్ణయ్య, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

బషీరాబాద్,అక్టోబర్ 01,ప్రభాతవార్త: బషీరాబాద్ మండల కేం ద్రంలోని ఐకెపి కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన బతుక మ్మ సంబరాల్లో మండల పరిధిలోని పలు గ్రామాల మహిళ లు,యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తీరొక్క పువ్వుతో బతుకమ్మను అందంగా పేర్చి ఆటపాటలతో, కోలాటం వేశారు.ఈ సందర్భంగా బషీరాబాద్ మండల ఎంపిపి కరుణ పాల్గొని మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రియాంక,ఎంపిటిసి రేఖ,మహిళ విభా గం అధ్యక్షురాలు జయమ్మ,కొర్విచెడ్ ఘని సర్పంచ్ సునీత, పి. ఎ.సి.ఎస్. వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ రాజారత్నం,నాయకులు నర్సిరెడ్డి (రాజురెడ్డి),డిటి వీరేష్ బా బు,ఐకెపి ఎపిఎం పద్మారావు, సిబ్బంది ఉన్నారు.

సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం

చౌడాపూర్ అక్టోబర్1,ప్రభాతవార్త :

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలకు న్యాయం జరుగు తుందని,దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్ర అంది స్తుందని ,మిగతా రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్ర ఆదర్శంగా నిలుస్తుందని పరిగి నియోజకవర్గం ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు.శనివారం చౌడాపూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి,షాదీముబారాక్ చెక్కులు మరియు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి,షాది ముబారాక్ లాంటి పథకంతో ఆడబిడ్డల వివాహ కానుకగా సిఎం కెసిఆర్ పేద వారికి అండగా ఉన్నారని దసరా సందర్భం గా ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఆడపడుచులకు అందిస్తుందన్నారు.రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థికస్థితి మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని నూతనంగా ఏర్పడిన చౌడాపూర్ మండల కేంద్రంలో డ్వాక్రా మహిళా భవన ఏర్పాటుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి హామి ఇచ్చారు.అనంతరం మండల పరిధిలోని కన్మన్ కల్వ గ్రామంలో ఆసరా పెన్షన్ కార్డులు మరియు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నా రు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,ఎంపిపి సత్య

-కళ్యాణ లక్ష్మీ చెక్కులు,బతుకమ్మ చీరలు పంపిణీ

-డ్వాక్రా మహిళా భవన ఏర్పాటుకు కృషి చేస్తా : ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

హరిచంద్ర ,జడ్పిటిసి రాందాస్,తహసీల్దార్ అశోక్ కుమార్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,సర్పంచ్ రంగారెడ్డి,రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజు,ఎంపిటిసి శంకర్,ఎఎంసి చైర్మన్ బృంగి హరికృష్ణ,ఎస్ఎ వెంకటగిరి,ప్రేమ్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,శ్రీనివాస్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,టిఆర్ఎస్ నాయకులు మఠం రాజశేఖ ర్,చిలుకల శంకర్,మేఘ్య నాయక్,అశోక్,యాదయ్య,పాల నర్సింలు, మల్లేష్, యువకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్
- ఒక్కో కుటుంబానికి రూ.15వేల ఆర్థిక సహాయం

మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్, అక్టోంబర్ 1, (ప్రభాతవార్త) :

సోలీపూర్ ఘటనలో పసిప్రాయంలోనే ముగ్గురు చిన్నారులు అనంతలోకాలకు వెళ్లిపోవడం ఆ తల్లిదండ్రుల కడుపు కోతను ఎవరు తీర్చలేనిదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీర్లపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సోలీ పూర్ గ్రామంలోని చిన్నారుల తల్లిదండ్రులను పరామర్శించడానికి వీర్లపల్లి శంకర్, తదితర కాంగ్రెస్ నాయకులు వెళ్లారు. ఈ సందర్భంగా ఇటీవల నీటిగుంతలో పడి మృతి చెందిన చిన్నారులు అక్షిత్‌గౌడ్, మహమ్మద్ ఫరీద్, మహమ్మద్ సాహెబ్‌ల కుటుంబ సభ్యులను వీర్లపల్లి శంకర్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ... కన్న కడుపు కోతను ఎవరు తీర్చలేరని, అభంశుభం తెలి యని చిన్నారులు పసిప్రాయంలోనే మృతి చెందడం చాలా బాధకరమైన విషయ మని అన్నారు. అక్రమ వెంచర్ నిర్వహకుల నిర్లక్ష్యం, మున్సిపల్ సిబ్బంది నిర్ల క్ష్యం వల్లె ముగ్గురు చిన్నారులు మృత్యువు పాలయ్యారని ఆయన ఆరోపించారు. జరిగిన నిర్లక్ష్యానికి పూర్తి బాధ్యత మున్సిపాలిటీ అధికారులు, పాలక వర్గం అదేవి ధంగా అక్రమ వెంచర్ నిర్వాహకులు భరించాలని డిమాండ్ చేశారు. బాధితులు నోరు తెరిచి న్యాయం అడిగే పరిస్థితిలో కూడ లేరని, ప్రశ్నిస్తే వారిని పోలీసు అధికారులు లాటీలు జలిపిస్తున్నారని ఆరోపించారు. ఈ నిర్లక్ష్యానికి మున్సిపల్, వెంచర్ నిర్వాహకులనే బాధ్యత వహించి తగిన ముల్యం చెల్లించాలని ఆయన అన్నారు. బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరి గేంత వరకు తమ పోరాటం చేస్తామని ఆయన అన్నారు. వారికి ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా డబుల్ బెడ్ రూం ఇండ్లను ముందుగానే ప్రకటించి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాలకు రాజకీయాలకు అతీతంగా పాలకులు వ్యవహరించాలని పెద్ద మనసుతో ఈ మూడు కుటుంబాలను ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. అనంతరం వీర్లపల్లి శంకర్ మృతుల తల్లి దండ్రులకు ఒక్కొ కుటంబానికి రూ.15వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కా ర్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కె.చెన్నయ్య, తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకుడు బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, చల్లా శ్రీకాంత్‌రెడ్డి, చటాన్‌పల్లి మాజీ కౌన్సిలర్ రాజేందర్‌రెడ్డి, చటాన్‌పల్లి కౌన్సిలర్ రాయికల్ శ్రీనివాస్, అందెమోహన్, ము బారక్ అలీఖాన్, పులిమామిడి రాజేష్, తుపాకుల శేఖర్, నెహ్రూ నాయక్, సోలీ పూర్ అనీల్, లింగారం యాదయ్య, అంజియాదవ్, సుదర్శన్, సీతారాం, బుడ్డ నరసింహా, గంగమోని సత్తయ్య, లింగారెడ్డిగూడ ఆశోక్, మంకాల శ్రీశైలం, బుగ్గ శ్రావణ్, శివ, నవీన్, శేఖర్, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ నూతన సిఐగా శంకర్ బాధ్యతలు స్వీకరణ



సీఐ శంకర్‌ను సన్మానిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

కొడంగల్,అక్టోబర్1,ప్రభాతవార్త : కొడంగల్ నూతన సిఐగా శంకర్ శనివారం నాడు పోలీస్‌స్టేషన్‌లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.మహబూబ్‌నగర్ సిసిఎస్‌లో పని చేసిఅక్కడి నుండి కొడంగల్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై రావడం జరిగింది.ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో శాంతిభద్రతలను పరిరక్షించడం,ఫ్రెండ్లీ పోలీసింగ్,ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటాని అయన తెలిపారు.

సీఐ శంకర్‌ను సన్మానించిన టీఆర్ఎస్ నాయకులు

కొడంగల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను టీఆర్ఎస్ నాయకులు,సర్పంచ్‌లు శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.శనివారం స్థానిక సీఐ కార్యాల యంలో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన శంకర్‌ను టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,చిట్లపల్లి,పోచమ్మతండా,అంగడిరైచూర్ తదితర గ్రామాల సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్,గోవిందు,గోడల రాంరెడ్డి,దత్తునాయక్ తదితరు లు శాలువాలు,పూలమాలలతో సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతు ప్రజలతో మమేకమై సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించిన డీఎం ఉపేందర్

కొడంగల్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త

కొడంగల్ ఆర్టీసీ బస్టాండ్‌ను తాండూర్ నూతన డీఎంగా బాధ్యతలు చేపట్టిన ఉపేం దర్ పరిశీలించారు.శనివారం కొడంగల్ బస్టాండ్‌ను పరిశీలించిన ఆయన బాస్టాండ్ లోని క్యాంటీన్లను,మరుగుదొడ్లను బస్టాండ్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించా రు.దొంగతనాలపై ఆర్టీసీ సీసీ కెమోరాలు పరిశీలించారు.దొంగతనాలు జరుగకుండా కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నాలు చేస్తామన్నారు.అలాగే అతి త్వరలో ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి బస్టాండ్‌లోని ఖాళీ స్థలాల్లో ఉన్న స్థలాలను లీజు కు ఇచ్చి వ్యాపార సముదాయానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.కార ్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ పీఎన్.రెడ్డి,అల్లావుద్దిన్,కార్గో ఇంచార్జ్ బొంకుర్ నరేష్ ఉన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు,అద్యాపకులు

కొడంగల్,సెప్టెంబర్ 1ప్రభాతవార్త

తెలంగాణా సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబురాలు కొడంగల్ పట్టణంలో వైభవంగా కొనసాగుతున్నాయి.బతుకమ్మ సంబురాల్లో భాగంగా శనివారం కొడంగల్ పట్టణంలోని లాహోటీ జూనియర్,డిగ్రీ కళాశాలలో కరస్పాండెం ట్ మల్లేష్‌యాదవ్ అద్వర్యంలో వేపకాయలతో విద్యార్థులు బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు.ఇందులో భాగంగా విద్యార్దిని,విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేస్తు బతుకమ్మ వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.అనంతరం తలపై బతుకమ్మ లతో పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ ఆలయ కోనేరులో నిమ్మజ్జనం చేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌యాదవ్,జూనియర్ కళాశాల ప్రిన్సి పాల్ రంగారెడ్డిలతో పాటు అద్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నక్కర్తలో అన్నదాన కార్యక్రమం

యాచారం, అక్టోబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లిలో నేడు జై హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నేడు అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపల్ ఆవరణలో ఘనంగా బతుకమ్మ

ఘట్‌కేసర్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి ఆధ్వర్యంలో మహిళా కౌన్సిలర్లు, సిబ్బంది వివిధ రకాల పూలతో బతుకమ్మలను చేసి పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎం.అంజిరెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, సంగీత, అంజనేయులు, అనురాధ, కోఆప్షన్‌సభ్యులు సురేం దర్‌రెడ్డి, మైసమ్మగుట్ట డైరక్టర్ సరోజ, మహిళా అధ్యక్షురాలు అండాలు, మాజీ ఎంపి టిసి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు మీనాగౌడ్, పద్మచారీ, నాయకులు హరిశం కర్, విష్ణువర్ధన్‌రెడ్డి, సిరాజ్, విజయ్, శ్రావణి, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు రూ.1.52 కోట్ల మార్జిన్ మనీ చెక్కుల పంపిణీ

-జిల్లా కలెక్టర్ నిఖిల

మార్జిన్ మనీ చెక్కులను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ నిఖిల

వికారాబాద్, అక్టోబర్ 1, ప్రభాతవార్త:

జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్లకు మార్జిన్ మనీ కింద రూ.1.52 కోట్ల చెక్కుల ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శనివారం కలెక్టరేట్ లోనే తన ఛాంబర్ లో జిల్లాలోని 588 చౌక ధర దుకాణాల డీలర్లకు జూన్, జూలై ,ఆగష్టు మాసా లకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. పౌరసరఫరాల శాఖ కమి షనర్ చొరవతో నిధులు విడుదల కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆన్ లైన్ ద్వారా డీలర్ల ఖాతాలోకి మార్జిన్ మనీ జమ అవుతుందని ఆమె తెలిపా రు. చెక్కుల పంపిణీలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, జిల్లా పౌరస రఫరాల మేనేజర్ విమల, చౌక ధర దుకాణాల జిల్లా అధ్యక్షులు జూకారెడ్డి, గౌరవ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, కార్యదర్శి శ్రీనివాస్ ఇతర డీలర్లు పాల్గొన్నారు. అనంతరం డీలర్ల సంఘం నాయకులు జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చాల ఇ అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

సిఎం కెసిఆర్ గిరిజన బాంధవుడు

సిఎం కేసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం చేస్తున్న నాయకులు.

బొంరాస్‌పేట్,అక్టోబర్1,ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ గిరిజనుల రిజర్వేషన్లను పెంచుతూ ఉత్తర్వులుఇవ్వడంతో బొంరాస్‌పేట్ మండలం బోట్లోనితాండలో శనివారం నాడు టీఆర్ఎస్ గిరిజన నాయకులు సిఎం కేసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం నిర్వహించారు.ఎన్నో సంవత్సరా లుగా గిరిజనుల రిజర్వేషన్ల కోసం ఎన్నో పోరాటాలు చేసినఉమ్మడి రాష్ట్రం లోని ప్రభుత్వాలు పెంచాలేదన్నారు.ఇప్పుడు ఉన్న ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాటప్రకారం 6శాతం నుండి 10శాతంకు రిజర్వేషన్లను పెంచడం చాలా సంతోషంగా ఉందన్నారు.గిరిజనులు అడగకముందే గిరిజనబంధును అందిస్తామని హామీ ఇవ్వాడంపట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.గిరిజనులం దరు సిఎం కేసిఆర్ వెంట ఉండి టీఆర్ఎస్‌పార్టీ గెలుపుకోసం కృషి చేస్తామ ని అన్నారు.ఎమ్మేల్యే పట్నం నరేందర్‌రెడ్డికి వారు ప్రత్యేకంగా ధన్యవాదా లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసి మోతిబాయి,పార్టీ ఉపా ధ్యాక్షులు లక్ష్మణ్‌నాయక్,నేహ్రూనాయక్,యూత్ ఉపాధ్యాక్షులుహీరూనాయ క్,పార్టీ నాయకులు బాలునాయక్,రమేష్, రవి,అర్జున్,హన్మంతు, కిషన్, రాజునాయక్,బాబ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన రిజర్వేషన్ల పెంపుపై గిరిజన ఉద్యోగుల హర్షం

షాద్‌నగర్, అక్టోంబర్ 1, (ప్రభాతవార్త) : తెలంగాణ గిరుజనులు ఎంతో కా లంగా పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలని చేస్తున్న ప పోరాటాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన రిజర్వేషన్లను శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ జీఓ నెంబర్ 33 ద్వార ఉత్తర్వులు జారీ చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తెలంగాణ గిరిజన సమాజం హృదయపూర్వకం గా స్వాగతిస్తుందని గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. గిరిజన రిజర్వేషన్లు పెంచడంతో శనివారం షాద్‌నగర్ పట్టణంలోని ముఖ్యకూడలీలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అంబే ద్కర్ దూరదృష్టి, దృఢసంకల్పం వల్లనే వెనుక బడిన, పడేసిన ప్రజలకు ఇలాంటి ప్రయోజనాలు అందుతున్నాయని, ఉద్యోగ సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ ప్రయోజనాలు భవిష్యత్తు తరాలకు అందడానికి, పెంచిన రిజర్వేషన్లు అమలయ్యే వరకు కృషి చేయాల్సిన అవసరముందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకుడు శ్రీనునాయక్, గిరిజజన ఉద్యోగులు శంకర్‌రాథోడ్, సోములా నాయక్, బిజిలి సత్యం, వగిలి కృష్ణ, తావుర్యా నాయక్, హూన్య, లక్ష్మణ్, లింబియా, గోపాల్, భద్రు, మాస్య, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద ఆనందం వ్యక్తం చేస్తున్న గిరిజన ఉద్యోగ సంఘం నాయకులు

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరపాలి

చౌడాపూర్ అక్టోబర్1,ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శివాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహానికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ...అందరిలోనూ ఆధ్యాత్మికత భావం పెంపొందాలని నవరాత్రి ఉత్సవాలను,దసరా పండుగను అందరూ భక్తిశ్ర ద్ధలతో జరుపుకోవాలని ఎమ్మెల్యే అన్నారు.పూజా కార్యక్రమంలో ఎంపిపి సత్యహరి చంద్ర,జడ్పిటిసి రాందాస్,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,పలువురు నాయకులు నాగరాజు,హరికృష్ణ, కె.రాజు, రంగారెడ్డి, శంక ర్,యాదయ్య,శివ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో ఘనంగా బతుకమ్మ పండుగ

మండల కార్యాలయం ముందు బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పెద్దేముల్, అక్టోబరు 1, ప్రభాతవార్త:

పెద్దేముల్ మండలంలోని ఆయా గ్రామాలలో బతుకమ్మ సంబురాలు అంబ రాన్ని తాకాయి, బతుకమ్మ సంబురాలలో భాగంగా శనివారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయం ముందు ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా ముస్తాబు చేశారు. బతుకమ్మ పాటలు పాడుతు నృత్యాలు చేసారు. వాడవాడల నిర్వహిస్తున్న బతుకమ్మ సంబురాలతో పల్లెల్లో పండుగ వాతవరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప,ఏపిఎం బాలయ్య, ఆయా గ్రామాల పంచాయతీ కార్య దర్శులు,సీసీలు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి : నీలా నర్సిములు

బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్, యంపిటిసి

పెద్దేముల్, అక్టోబరు 1, ప్రభాతవార్త: మహిళలు అన్ని రంగాలలో రాణించ